'స్థానిక' రిజర్వేషన్ల ఖరారుపై

జూన్ 10 తర్వాత రాష్ట్రవ్యాప్త ఉద్యమం

ఖైరతాబాద్, మే 27: రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందే స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లను ప్రకటించాలని, లేదంటే జూన్ 10 తర్వాత రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను కలుపుకొని ఉద్యమానికి శ్రీకారం చుడుతామని, తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లా డుతూ బీసీలకు 23 నుంచి 42 శాతానికి రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల ముందే హామీ ఇచ్చిందని, కులగణన చేస్తే ఆ సంఖ్య 52 శాతానికి పెరుగుతుందని, ఎస్సీ, ఎస్టీలకు 30 శాతానికి పెంచడంతో మొత్తంగా ఆయా కులాలకు 82 నుంచి 84శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభు త్వం ఏర్పడి ఐదు నెలలు దాటుతున్నా రిజర్వేషన్లపై ఎందుకు ప్రకటన చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాం లో 30 వేల పోస్టులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహిస్తే, వాటిని భర్తీ చేసి ఆ క్రెడిట్‌ను మీ ఖాతాలో వేసుకుంటారా? అని రేవంత్‌ని మందకృష్ణ ప్రశ్నించారు.

శ్రీధర్‌రెడ్డి హత్యపై సిట్ వేయాలి

- మంత్రి జూపల్లిని బర్తరఫ్ చేయాలి
- స్థానిక పోలీసు పెద్దలను డిస్మిస్ చేయాలి
- కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాలను.. ఫ్యాక్షన్ జోన్లుగా ప్రకటించాలి
- వారంలోగా న్యాయం చేయకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
- బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరిక
- డీజీపీకి వినతిపత్రం సమర్పణ

సోమవారం డీజీపీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): నాగర్‌కర్నూల్ జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో ఇటీవల జరిగిన బీఆర్‌ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి హత్యపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుచేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. హత్య జరిగి నాలుగు రోజులైనా ఇంతవరకు నిందితులను కనీసం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారణ చేయలేదని, తమకు స్థానిక పోలీస్ అధికారులపై నమ్మకం పోయిందని స్పష్టంచేశారు. ఈ మేరకు సోమవారం శ్రీధర్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రవీణ్ కుమార్.. డీజీపీ రవిగుప్తాకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పడావు పడిన తెలంగాణను కేసీఆర్ సస్యశ్యామలం చేస్తే, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు రక్తపుటేరులు పారిస్తూ మనుషులను చంపుతున్నారని విమర్శించారు. హత్యకు గురైన శ్రీధర్‌రెడ్డి ఎంతో అమాయకుడు, మృదుస్వభావి అని, అలాంటి వ్యక్తిని నిద్రపోతుంటే అత్యంత దారుణంగా గొడ్డళ్లతో నరికి హత్యచేశారని అన్నారు. ఈ హత్యకు మంత్రి జూపల్లి అనుచరులే కారణమని శ్రీధర్‌రెడ్డి తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేస్తే, స్థానిక ఎస్‌ఐ బలవంతంగా జూపల్లి పేరును ఫిర్యాదునుంచి తొలగింపజేశారని ఆరోపించారు. ఎఫ్‌ఐఆర్ నమోదై నాలుగు రోజులైనా ప్రధాన నిందితుడు కృష్ణప్రసాద్, రెండో ప్రధాన నిందితుడు మహేశ్ సహా ఇతర నిందితులలో ఒక్కరిని కూడా పోలీస్‌స్టేషన్‌కు పిలిపించిన దాఖలాలు లేవని మండిపడ్డారు. కృష్ణప్రసాద్ చిన్నంబావి మండలంలోని జూపల్లి నివాసంలో దర్జాగా విలేకరుల సమావేశం కూడా నిర్వహించారని, పోలీసు వ్యవస్థ ఏమి చేస్తున్నదని ప్రశ్నించారు. జూపల్లి సీనియర్ మంత్రి అయి ఉండి కూడా విచక్షణ పాటించకుండా చనిపోయిన శ్రీధర్‌రెడ్డిపై ఘోరమైన అభాండాలు వేస్తున్నాడని విమర్శించారు. హత్య అనంతరం గ్రామస్థులంతా కలిసి నిందితుల ఇండ్లను కూలగొడతామన్నా.. కొడుకు పోయిన దుఃఖంలో ఉన్న శేఖర్‌రెడ్డి విచక్షణతో వ్యవహరించి వారిని వారించారని, తన కుటుంబానికి న్యాయం జరగాలని మాత్రమే కోరుకున్నారని చెప్పారు.

హత్య గురించి ఎస్‌ఐకి ముందే సమాచారం

హత్య గురించి చిన్నంబావి ఎస్‌ఐకి ముందే తెలుసని స్థానిక ప్రజాప్రతినిధులు అంటున్నారని, అయినా శ్రీధర్‌రెడ్డిని కాపాడుకోలేకపోయారని ప్రవీణ్‌కుమార్ వాపోయారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తున్నవారిని కూడా పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. హోంశాఖ సీఎం వద్దే ఉన్నప్పటికీ చట్టబద్ధంగా నడుచుకునే వ్యక్తికి రక్షణ కల్పించలేకపోతే ఈ ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. వెంటనే డీజీపీ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటుచేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ మంత్రి, ఆయన అనుచరులతో కుమ్మక్కైన స్థానిక పోలీసు అధికారులను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని, కొల్లాపూర్, అచ్చంపేట ప్రాంతాలను ఫ్యాక్షన్ జోన్లుగా, సమస్యాత్మక ప్రాంతాలుగా ప్రకటించి పోలీసు పికెట్లు ఏర్పాటు చేయాలని, జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, అభిలాష్‌రావు, ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ తదితరులు డీజీపీని కలిసినవారిలో ఉన్నారు.

హైదరాబాద్ హఫీజ్‌పేట సాయినగర్‌యూత్ కాలనీలో చనిపోయిన చిన్నారి సమద్ కుటుంబాన్ని ఓదారుస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే గాంధీ

మృతుల కుటుంబాలకు పది లక్షల పరిహారం ఇవ్వాలి

హఫీజ్‌పేటలో గోడకూలి మృతి చెందిన కుటుంబాలకు కేటీఆర్ పరామర్శ

హైదరాబాద్ సిటీబ్యూరో/ మాదాపూర్, మే 27(నమస్తే తెలంగాణ): వానలు, ఈదురుగాలులతో జరిగిన ప్రమాదాల్లో మరణించినవారి కుటుంబాలకు రూ.పది లక్షల చొప్పున పరిహారం అందజేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట డివిజన్‌లో బాల్కానీ గోడ కూలి ఇద్దరు మృతి చెందగా, సోమవారం బాధిత కుటుంబాలను కేటీఆర్ పరామర్శించి రూ. లక్ష ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొన్నారు. ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 14 మంది మృతి చెందడం బాధాకరమని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భద్రత చర్యలు చేపట్టాలని కేటీఆర్ కోరారు. నిర్వాసితులైన కుటుంబాలకు ఇప్పటికే నిర్మించి ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో సోంబీర్!

> మొదటిపేజీ తరువాయి...

కథనాన్ని నిజం చేస్తూ.. సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ లిమిటెడ్ అనే కంపెనీ తన బ్రాండ్ బీర్లను అమ్ముకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్టు సోమవారం ప్రకటించింది. ఈమేరకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు కూడా సమాచారం ఇచ్చినట్టు వెల్లడించింది. సోం డిస్టిలరీస్ సంస్థ త్వరలోనే తన బీరు ఉత్పత్తులను రాష్ట్రంలో సరఫరా చేయనున్నది. ఈ మేరకు ఆ సంస్థ ఇప్పటికే మద్యం దుకాణాలు, రిటైల్ ఔట్‌లెట్లను కూడా సంప్రదిస్తున్నది. రాష్ట్ర మద్యం విధానం ప్రకారం కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కంపెనీల నుంచి బీరు కొని రాష్ట్రంలోని రిటైల్ ఔట్‌లెట్లకు మద్యం సరఫరా చేస్తుంది. బయటి వ్యక్తులు నేరుగా కంపెనీల నుంచి మద్యం కొనే అవకాశం లేదు. మద్యం రిటైలర్ల నుంచి ఆర్డర్లు తీసుకొని వారి డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వమే తయారీ కంపెనీలకు ఆర్డర్లను పెడుతుంది.

అనుమతులే ఇవ్వలేదన్నారు..

రాష్ట్రంలో గత రెండు నెలలుగా బీర్ల కొరత తీవ్రంగా ఏర్పడింది. కొన్ని బ్రాండ్ల మద్యం దొరకకుండా చేశారని, కృత్రిమ కొరత సృష్టించారని ఆరోపణలు వచ్చాయి. మద్యం ప్రియులు కొన్ని చోట్ల బహిరంగంగా కూడా నిరసన వ్యక్తం చేశారు. దీనిపై 'నమస్తే తెలంగాణ' పత్రిక లోతుగా విశ్లేషించి గత ఆదివారం ఒక కథనాన్ని ప్రచురించింది. కొన్ని కొత్త బ్రాండ్లను తెలంగాణ మార్కెట్లోకి తెచ్చే ప్రయత్నంలో భాగంగానే బీర్లతోపాటు, కొన్ని మద్యం బ్రాండ్లను తొక్కిపెడుతున్నారన్న అనుమానాలు మద్యం ప్రియుల్లో వ్యక్తమవుతున్నట్టు పేర్కొంది. దీనిపై స్వయంగా మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ 'రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల కోసం ఎవ్వరూ దరఖాస్తే పెట్టలేదు. మద్యం కొత్త పాలసీపై తాము ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రజాస్వామ్యంలో కొత్త మద్యం బ్రాండ్‌లను కోరుకునే హక్కు ప్రజలకు ఉన్నది' అని గత మంగళవారం గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లో చెప్పారు. కానీ, సరిగ్గా వారం రోజులు తిరిగేసరికి రాష్ట్రంలో కొత్త మద్యం కంపెనీలకు అనుమతులు వచ్చేశాయి. ఇప్పుడు సోం డిస్టిలరీస్ కంపెనీకి చెందిన బ్రాండ్లే కాదు.. మరికొన్ని కొత్త బ్రాండ్ల మద్యం కూడా రానున్నట్టు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెప్తున్నాయి.

సోం డిస్టిలరీస్ ఎవరిది..?

మధ్యప్రదేశ్‌కు చెందిన సోం డిస్టిలరీస్ దేశంలో అత్యంత వివాదాస్పద మద్యం తయారీ కంపెనీల్లో ఒకటి. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ఫండింగ్‌లో ఈ సంస్థ కీలకంగా వ్యవహరించినట్టు బ్యాంకు ఆధారాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ కీలక నేత దిగ్విజయ్‌సింగ్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు (1999-2000లో) సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ సంస్థకు అనేక రాయితీలు, మినహాయింపులు ఇచ్చినట్టు విమర్శలున్నాయి. సోం డిస్టిలరీస్ నిర్వహించే కార్యక్రమాలకు, ఆ కంపెనీ యజమానుల ఇండ్లలో జరిగే కార్యక్రమాలకు దిగ్విజయ్‌సింగ్ రెగ్యులర్ అతిథి అన్న ఆరోపణలున్నాయి. దిగ్విజయ్‌సింగ్ ఆ సంస్థ నుంచి అప్పట్లోనే రూ.12 కోట్లు స్వీకరించినట్టు కంపెనీపై ఐటీ దాడులు జరిగినపుడు బయటపడింది. కాంగ్రెస్ పార్టీ కోసం ఈ సంస్థ ఎలక్టోరల్ బాండ్లు కొన్నట్టు మధ్యప్రదేశ్‌లోని పలు మీడియా సంస్థలు బ్యాంకు ఆధారాలను కూడా బయటపెట్టాయి. 'కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)2021లో సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్‌పై దాడులు జరిపింది. ధరల నిర్ధారణ, సిండికేట్ తదితర వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సీసీఐ అధికారులు సోం డిస్టిలరీస్ సంస్థపై దాడులు చేశారు. పలు ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ సంస్థ తన కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. బీర్లతోపాటు విస్కీ, రమ్ వంటి వాటిని కూడా ఈ సంస్థ ఉత్పత్తి చేస్తున్నది.

కృత్రిమ కొరత సృష్టించి.. కొత్తవాటికి అనుమతులు?

రాష్ట్రంలో మద్యానికి కృత్రిమ కొరత సృష్టించి తమకు నచ్చిన బ్రాండ్లను, కంపెనీలను ప్రవేశపెడుతున్నారన్న ఆరోపణలు మరోసారి వెల్లువెత్తుతున్నాయి. పేరున్న, డిమాండ్ ఉన్న కంపెనీల బీర్లను మార్కెట్‌లోకి రాకుండా చేసి కొరతను సృష్టించారు. అనంతరం కొరత పేరు చెప్పి కొత్త బ్రాండ్లను, కొత్త కంపెనీలను మార్కెట్లోకి తీసుకొచ్చారని మద్యం వ్యాపార వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతున్నది. ఇదో రకమైన వ్యూహం అని, గతంలో కూడా కొన్ని రాష్ట్రాల్లో ఇలాగే తమకు నచ్చిన బ్రాండ్లకు, కంపెనీలకు అనుమతులు ఇచ్చారని వ్యాపార వర్గాలు ఆరోపించాయి. ఈ వ్యవహారంలో చాటుమాటుగా భారీ ఎత్తున డబ్బులు చేతులు మారాయని పేర్కొన్నాయి. మన రాష్ట్రంలో కూడా అదే తరహాలో జరిగి ఉంటుందని ఆరోపిస్తున్నాయి. దీనిపై ఎక్సైజ్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఏం వివరణ ఇస్తుందో వేచి చూడాలి.

రాజీనామా యోచనలో టెస్కాబ్ చైర్మన్!

- అవిశ్వాసానికి నోటీసులు ఇచ్చిన డైరెక్టర్లు
- అవిశ్వాస తీర్మానంపై జూన్ 10న సమావేశం
- ఆలోపే రాజీనామాకు రవీందర్‌రావు సిద్ధం

హైదరాబాద్, మే 27(నమస్తే తెలంగాణ): తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) చైర్మన్ కొండూరి రవీందర్‌రావు తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు సమాచారం. ఆయనపై అవిశ్వాసం ప్రకటించిన బోర్డు మెజార్టీ డైరెక్టర్లు గత వారమే నోటీసులు ఇచ్చారు. జూన్ 10న అవిశ్వాస తీర్మానంపై సమావేశం జరగనున్నది. ఆలోపే రాజీనామా చేయాలని రవీందర్‌రావు నిర్ణయించుకున్నట్టు తెలిసింది. బీఆర్‌ఎస్‌కు చెందిన కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు టెస్కాబ్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీకి అనుకూలంగా మారిన డైరెక్టర్లు రవీందర్‌రావును చైర్మన్ పదవి నుంచి తొలగించాలని నిర్ణయించారు. బోర్డులో మొత్తం 9 మంది డైరెక్టర్లు ఉండగా ఏడుగురు ఆయనకు వ్యతిరకమైనట్టు తెలిసింది. అయితే చైర్మన్ పదవి ఉండాలంటే కాంగ్రెస్‌లోకి రావాలంటూ ఆఫర్ ఇచ్చినట్టు తెలిసింది. బీఆర్‌ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదంటూ స్పష్టం చేసిన రవీందర్‌రావు కాంగ్రెస్‌లో చేరేందుకు అంగీకరించకపోవడంతో అవిశ్వాస అస్త్రాన్ని ప్రయోగించినట్టు సమాచారం. ఈ పరిస్థితి వస్తుందని గమనించిన రవీందర్‌రావు.. గతంలోనే తన పదవికి రాజీనామా చేస్తానంటూ ఓ మంత్రికి తెలుపగా వద్దని వారించినట్టు తెలిసింది. అప్పుడు వద్దని తీరా ఇప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టడంపై చైర్మన్ ఆవేదన వ్యక్తం చేసినట్టు ఆయన సన్నిహితుల ద్వారా తెలిసింది. అవిశ్వాసంపై తీర్మానం ప్రవేశపెట్టేలోపే టెస్కాబ్ చైర్మన్ పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలిసింది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

అనుబంధం-1లో తెలిపిన లొకేషన్ల వద్ద ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషీన్ (ATVM) నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది

PUB/0504

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు **అనుబంధం-1లో తెలిపిన లొకేషన్ల వద్ద ఆటోమేటిక్ టిక్కెట్ వెండింగ్ మెషీన్ (ATVM)** నియామకం కొరకు దరఖాస్తులు కోరుచున్నారు.
ATVM ఫెసిలిటేటర్స్ (**రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు**) యొక్క నియామకం కొరకు దరఖాస్తు ఫారం అనుబంధం-2లో జతపరచబడినది.
ATVM ఫెసిలిటేటర్స్ (**జనరల్ పబ్లిక్**) యొక్క నియామకం కొరకు దరఖాస్తు ఫారం అనుబంధం-3లో జతపరచబడినది. **రిటైర్డ్ రైల్వే ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.**
దరఖాస్తు ఫారం, అర్హతా ప్రమాణం మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్ **www.scr.indianrailways.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవలెను.
ఆసక్తిగల రిటైర్డ్ ఉద్యోగులు/జనరల్ పబ్లిక్ తమ సీల్డ్ దరఖాస్తును నిర్దిష్ట రూపంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, సంచాలన్ భవన్, మొదటి అంతస్తు, సికింద్రాబాద్ వారి కార్యాలయంలో **19-06-2024**న **15.00** గంటలలోగా దాఖలు చేయాలి. **19-06-2024**న **15.00** గంటలు ముగిసిన తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించబడవు లేదా పరిశీలించబడవు.
దరఖాస్తులు **19-06-2024**న **15.30** గంటలకు తెరువబడతాయి.
తదుపరి వివరాల కొరకు ఏదైనా పనిరోజున దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించగలరు.
మా వెబ్‌సైట్ **www.scr.indianrailways.gov.in** దర్శించండి.
A0641 **డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్.**

జూపల్లి ఝూటా మాటలు

- రాష్ట్రానికి 'సోం' బ్రాండ్ బీర్లు
- అక్రమ మద్యానికి తెరలేపిన కాంగ్రెస్
- సోం డిస్టిలరీ మద్యం తాగి మధ్యప్రదేశ్‌లో 24 మంది మృతి
- కొత్త బ్రాండ్‌లకు అనుమతులు ఇవ్వలేదనటం అబద్ధం
- ఆయనకు తెలియకుంటే సీఎం రేవంత్‌రెడ్డే డీల్ చేశారా?: క్రిశాంక్ సూటి ప్రశ్న

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రానికి దొడ్డిదారిన కల్తీ మద్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్నదని, ప్రజల ప్రాణాలను హరించే ఇలాంటి నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లో అనేక మంది మరణానికి కారణమైన కల్తీ మద్యం కంపెనీని తెలంగాణకు తీసుకొస్తున్నారని ఆరోపించారు. సోమవారం తెలంగాణభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో అమ్మకాలకు కొత్త బ్రాండ్‌లు దరఖాస్తు చేసుకోలేదని ఇటీవల ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. ఒక పత్రికపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని అన్నారు. ఆ పత్రిక మాత్రం భయపడలేదు. ఇప్పుడు జూపల్లి మాటలు అబద్ధమని తేలిపోయింది. ఆ శాఖ మంత్రి అయిన జూపల్లికి సమాచారం లేకుండానే సీఎం రేవంత్‌రెడ్డే నేరుగా డీలింగ్ చేశారా? సోం డిస్టిలరీస్ కంపెనీ ద్వారా కొత్త బీర్లను తెలంగాణకు తీసుకొస్తున్నారు. ఈ విషయాన్ని సోం డిస్టలరీ కంపెనీ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు అధికారికంగా సమాచారం ఇచ్చింది. ఈ కంపెనీ అనేక సంవత్సరాల పాటు కాంగ్రెస్‌కు విరాళాలు ఇచ్చింది. 2019-20లో రూ.1.31 కోట్లు, 2013-14లో రూ.25 లక్షలు, 2018-19లో రూ.75 లక్షల విరాళం ఇచ్చింది' అని వెల్లడించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా దిగ్విజయ్‌సింగ్ ఉండగా ఆయన సోం డిస్టిలరీ కార్యక్రమానికి వెళ్లి.. 'మీరు డబ్బులు సంపాదించాలి, మీరు సంపాదిస్తేనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. మీకు లక్ష్మీదేవత ఆశీస్సులు ఉండాలి' అని అన్నారని గుర్తుచేశారు. ఈ విషయం ప్రముఖ మీడియా సంస్థల్లోనూ వచ్చిందని తెలిపారు. సోం డిస్టిలరీ సంస్థ మధ్యప్రదేశ్‌లో 24 మంది చనిపోవడానికి కారణమని మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ డిస్టిలరీని సీజ్ చేసిందని, గుజరాత్‌లో ఇదే కంపెనీ కల్తీ మద్యం తాగి 65 మంది చనిపోయారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అలాంటి కంపెనీకి అనుమతి ఇచ్చి అక్రమ మద్యానికి తలుపులు తెరిచిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ మద్యం, కల్తీ మద్యం, గుడుంబా ఉండకుండా కేసీఆర్ హయాంలో అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేశారని, కానీ అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ సర్కారు అక్రమ మద్యం తయారు చేస్తున్న సంస్థను రాష్ట్రానికి తీసుకు వస్తున్నదని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం తయారీలో సోం డిస్టిలరీ ముందు ఉంటుందని, అక్రమ సంపాదనే ధ్యేయంగా కాంగ్రెస్ ఇలాంటి పనులకు దిగజారుతున్నదని ఆరోపించారు. ఈ అంశంపై ఉరుకునేది లేదని, ప్రజల ప్రాణాలకు హాని ఉన్నదని, అలా జరగకుండా బోగస్ కంపెనీలపై బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు. కల్తీ మద్యంతో తెలంగాణ ప్రజలకు ఇబ్బంది రావొద్దనేదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ అంశంపై మంత్రి జూపల్లి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.
ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2024-25 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 27/05/2024

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-06-2024 as shown below:

Br.Hyderabad: Ground Floor, Opp. Surabhi Complex, Bank Street, Sultan Bazar, Hyderabad, Telangana-500 001, Ph no.040-23205381:-
11246400020125,11246400020133,11246400020174,11246400020182,11246400020190,11246400023756,11246400024747,11246400024879,11246400024952,
11246400025116,11246400025231,11246400026312,11246400028615,11246400028755,11246400029043.
Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram- 500 070, Ph no. 9160414430 :-19436400053463,19436400049297,19436500009399,19436400051632,19436500009472,19436400049347,19436500009571,
19436400045766,19436500010348,19436400040635,19436500010447.
Br. Hyderabad/Alkapur Township: Sri Sai Meadows, 7-16/1/2/11 C, Plot C1 & C2, Road No.8, Alkapur Township, Puppalaguda, Manikonda Muncipality, Hyderabad, Telangana - 500 089 :- 23256400003308,23256400003084,23256400003043, 23256400005139,23256400004892,23256400003191,
23256400002946, 23256400004124,23256400004918,23256400003498.
Br. Khammam: H.No:16-13-295, Ground Floor, Opposite Rest-INN Hotel, Bypass Road, Khammam- 507002, Ph No. 08742228800 :-
23036400046675, 23036400036981, 23036400040769.
Br. Karim Nagar: H.No:8-6-51, Kothirampur Chorasta, X- Road, Opp. NEXA Showroom, Hyderabad Road, Karimnagar- 505 001 :-
23086400009629, 23086400009504,23086400010098,23086400011385,23086400012847,23086400013738,23086400009181,23086400013779.
Br. L.B.Nagar: Plot No. 142/A, Sbh Colony, Venture 2, Near L B Nagar Ring Road, Lb Nagar, Rangareddi, Telangana- 500 074, Ph no. 04024037333 :- 16726400030880, 16726100092693.
Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri- 500 062, Ph no.040-27121527 :-
16026400057979,16026400061815,16026500010704,16026500009276,16026500009219,16026500011215,16026400058977,16026400057896,16026500009235,
16026400049901,16026400057243,16026500008492,16026500008765,16026400060866,16026400057540,16026500009912,16026400056567,16026400060957,
16026500010894,16026400056328,16026400062342,16026400058688,16026400059272,16026400065501,16026400058654,16026400055577,16026400064488,
16026500008542.
Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Medchal Malkajgiri, Hyderabad,- 500 047, Ph no.0 40-27050638 :-
16676400040449,16676400041330,16026400065501,16676400049242,16676400040506,16676400050208,16676400039342,16676400046081,16676400040787,
16676400041348,16676400044391,16676400046099,16676400040779,16676400041421,16676400044763,16676400049325,16676400040266,16676400031281,
16676400039961,16676400028253,16676400039946,16676500001424,16676400038914,16676400040795,16676400040589,16676400039177,16676400039037,
16676400039201,16676400039284,16676500001382,16676400038351,16676400039045,16676400039656,16676400041280,16676400038757,16676400039490.
Br. Secunderabad: Shop No. 7, Ground Floor, Legend Crystal Building, Penderghast Road, Near Paradise Circle, Secunderabad, Hyderabad - 500 003, Ph. 040-27890256 :- 13956400016133,13956400017727,13956400019954,13956400021034,13956400017057,13956100066578,13956400021489,
13956400023048,13956400020788,13956400017784,13956400021547,13956400023055,13956400017537,13956400017834,13956400019566,13956400021141,
13956400018824,13956400017891,13956400019574,13956100066776,13956400017560,13956400017917,13956400019582,13956500005119,13956400017610,
13956400018634,13956400019590,13956500005168,13956400020390,13956400018022,13956400019608,13956500005408,13956400017628,13956400016158,
13956400020986,13956500006026,13956400016497,13956400016240,13956400021026,13956500005242,13956500005747,13956500005853,13956500005333.
Br. Serilingampally: Vijaya Hospital Building, Madeenaguda, Serilingampally, Rangareddy- 500 049, Ph no.0 40-23044355 :-
16886400078741,16886400073320,16886400067785,16886100330020,16886400073296,16886400079152,16886400079210,16886400079137,16886400068866,
16886400068924,16886400080374,16886400082784,16886400080440,16886400096313,16886400054536,16886400065441,16886500018878,16886500018704,
16886400065664,16886400085084,16886400052811,16886400064121,16886400076711,16886400066720,16886400066746.
Br. Uppal Kalan: Main Road, Uppal, Hyderabad, Medchal Malkajgiri, Telangana- 500 039, Ph no.040-27203599 :-
15836400041455,15836400041463,15836400044442,15836400044913,15836400043428,15836400043436,15836400043865,15836100300045,15836100300771,
15836100294339,15836100293414,15836400042636,15836400042644,15836100253301,15836400039533,15836400042529,15836500007166,15836100299478,
15836500007299,15836100295393,15836100303270,15836400042685,15836400037917,15836100293364,15836400041562,15836400043063,15836400044293,
15836400044319,15836400044301,15836400043147,15836100302686,15836100303379,15836400041224,15836500006739,15836100300482,15836400042149,
15836400022703,15836400044715,15836400045647,15836500006572,15836100302082,15836400046116,15836400040408,15836400040416,
Br. Warangal: 11-25-131, SSS Plaza, Mg Road, Warangal, Warangal Urban, Telangana- 506 002, Ph no. 0870 2500159 :-
17566400039922,17566400049277,17566400049756,17566400053691,17566400053717,17566400043114,17566400051844,17566400033776,17566400048378,
17566400050077,17566400056561,17566400056587,17566400055043,17566400053154,17566400052305,17566400048899,17566400055779,17566400045978,
17566400052313,17566400053105,17566400048949,17566400050820,17566400050192,17566400050200,17566400050218,17566400050457,17566400050465,
17566400050473,17566400052420,17566400052438,17566400048204,17566400055035,17566400051778,17566400052776.
Br. Hyderabad/ Punjagutta: 6-3-456/C1 & C2, Ground Floor, MGR Estates, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, - 500 082, Ph. 04023357575:- 14736400031475,14736400031822,14736400031814,14736500007946,14736500008845,14736500007896,14736500008449,
14736500008746,14736500007714,14736400036417,14736500008977,14736100165995,14736100166100,14736400033216,14736100166241,14736400034651.
Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O, Rangareddy- 500 081, Ph no.0 40-23115250:-
15556100273089,15556100274236,15556100279938,15556400021410,15556400024547,15556400025015,15556400025494,15556400025502,15556400025569,
15556400027185,15556400028696,15556400029298,15556500004688,15556500004696,15556500004837,15556500004985,15556500005560,15556500005719.
Br.Hyderabad/Banjara Hills: 8-2-293/82/564/A-43, Ground Floor, Prasanthi Towers, Road No.92, Jubilee Hills, Hyderabad, - 500096, Ph no. 040-41923022:- 18436100090014,18436100090063,18436400011561,18436400012759,18436400012577.
Br. Kukatpally: Ground Floor , G V Arcade, 269 MIG, Road No 3, 50 Ft Road, KPHB Colony, Kukatpally, Ranga Reddy District-500072, Ph no. 040-23053075 :- 15696100596830,15696400027700,15696700009093,15696400028112,15696700007949,15696400028955,15696700008830,
15696400026827,15696100621059,15696400029482,15696400031868,15696400026660,15696100620382,15696400033385,15696400027064,15696700008863,
15696100617610,15696700008160,15696700009176,15696400026454,15696100617628,15696100616737,15696400024749,15696400026595,15696400024293,
15696400025837,15696400024756,15696400026447,15696400030175,15696400022891,15696400029136,15696400024103,15696400030654,15696400022909,
15696400027445,15696400024111,15696400033229,15696400022917,15696700008772,15696700009168,15696100617354,15696400023154,15696400027544,
15696700008822,15696100617933,15696400026512,15696400026504,15696400026793,15696400027015,15696400031777.
Br. Ramachandrapuram: D.No. 25-35/1/G,Plot No 14 &15 ,NH-9, Opp. Mandal Office, Ramachandra Reddy Nagar, Ramachandrapuram, Hyderabad, Sanga Reddy District,Telangana, Medak, Telangana-502 032, Ph no. 08455281145 :-
16056400079723,16056400079749,16056400082537,16056400083584,16056400064600,16056400064618,16056400064626,16056400064634,16056400064592,
16056400070268,16056400074369,16056400073254,16056400073262,16056400073270,16056400082917,16056400081661.
Br. Hanamkonda : No: 2-6-1045/1/B, KLN Reddy Colony Hanamkonda, Main Road, Warangal, Telangana, Warangal, Telangana, 506001 Ph : 7774055586:- 23426400003174,23426400003323,23426400002366,23426400002374,23426400003679,23426400002606,23426400002655,23426400003927.
Br. Mahabubnagar : H No.10-5-87/2A, Plot No, 4 & 13, Srinivas Colony, Yenugonda Street, Mahabubnagar, Telangana - 509001:-
23986400000645,23986400000983,23986400000991,23986400001031,23986400001155,23986400001288.
Br. Hyderabad / Mehdipatnam : Elevated Ground Floor, MM Heights, Khader Bagh Road, Near Premier Hospital, Karol Bagh Society, Mehdipatnam, Hyderabad- 500 028, Ph. 040 29302389 :- 23896400002444, 23896400002758, 23896500000066

Bangalore 27-05-2024 Vice President & Zonal Head